దివ్యాంగులకు ఆటల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో కరీం

పరిగి, డిసెంబర్ 4: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పరిగి లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం భవిత కేంద్రంలో జరిగిన కార్య క్రమంలో విజేతలకు తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో కరీం, ఎంఈవో గోపాల్ బహుమ తులు అందజేశారు. వైకల్యమనేది శరీరానికీ కాని మనసుకు కాదని, ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని వారు సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు జయరాం, భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఐఈఆర్‌పీ జ్యోతి, స్పెషల్ ఎడ్యు కేటర్ ఉపాధ్యాయుడు మహేందర్‌గౌడ్, సీఆర్‌పీలు చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికారాబాద్, డిసెంబర్ 4 : సాధన చేస్తే సాధించలేనిదేమీలేదని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రోగ్రామ్ మేనేజర్ గురుదేవి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్ష న్‌హాలులో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జిల్లాలో 212 మంది చిన్న, చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద లైనటువంటి దివ్యాంగులను గుర్తించి, రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలి పారు. అనంతరం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ పర్సన్ మంజుల, వికారాబాద్ మండల కో ఆప్షన్ నెంబర్ ఎర్రవల్లి జాఫర్, డాక్టర్ రెడ్డీస్ ఫౌం డేషన్ జిల్లా కోఆర్డినేటర్ రామేశ్వర్, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, కమ్యూనిటీ వలం టీర్లు రాములు , హనుమంత్ రెడ్డి , జ్యోతి, శ్రీశైలం, శరత్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ): దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుం దని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. దివ్యాంగులు పట్టుదలతో అన్ని విధాల మరింత ఉన్నతంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సీఎంటీఐ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లతో కలిసి దివ్యాంగులకు ఉపకరణాలు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు తదితరాలను పంపిణీ చేశారు. 30 సర్కిళ్లలో గుర్తించిన 3,619 మంది దివ్యాంగులకు రూ.3.15 కోట్ల విలువ గల 7,576 సహాయ పరికరాలు, ఉపకరణా లు పంపిణీ చేస్తున్నట్లు అడిషనల్ కమిష నర్ (యూసీడీ) చంద్రకాంత్‌రెడ్డి చెప్పారు. డి ప్యూటి కమిషనర్ ప్రశాంతి, ఆర్పీ లు, స్వయం సహా యక సంఘాల మహిళలు, లబ్ధిదారులు, దివ్యాంగులు, స్థానికులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు రిక్షాలు అందజేత

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ):పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో శుభ్రతను మెరుగుపర్చేందుకు కీలక చర్యలు చేపట్టిందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మి కులకు రిక్షాలు, వీల్ బారోల్/పుష్ కార్డులను పంపిణీ చేశారు. నగర పరిశుభ్రతకు 1500 చెత్త రిక్షాలు(ట్రై సైకిళ్లు) కొనుగోలు చేసి ప్రతి సర్కిల్‌కు 50 చొప్పున అందించినట్లు మేయర్ తెలి పారు. అదేవిధంగా 1500 వీల్ బారోల్/పుష్ కార్డులు కొనుగోలు చేసి ప్రతి సర్కిల్‌కు 50 వీల్ బారోల్/పుష్ కార్డులను అందుబాటులో ఉంచామన్నారు. జూబ్లీహిల్స్ సర్కిల్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ నారాయణ, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శాట్స్ రెగ్యులర్ ఉద్యోగుల నిరసన

శాట్స్ కార్యాలయంలో నిరసనలో పాల్గొన్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌రావు, కార్యదర్శి ముజీబ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి డిసెంబర్ 4: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రెగ్యులర్ ఉద్యోగు లకు సంబంధించి వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇచ్చినందుకు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌రావు, కార్యదర్శి ముజీబ్‌లతోపాటు శాట్స్ ఉద్యోగుల నాయకుడు శ్రీనివాస్, పద్మ తదితరులు నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కింద తమకు ఉద్యోగ బాధ్యతలివ్వడం ప్రభుత్వ రూల్స్‌కు వ్యతిరేకమని, ఈ విషయాన్ని పరిశీలనలోకి తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కోచ్‌ల కింద లైజన్ ఆఫీ సర్‌గా డ్యూటీలు వేయగా.. వారి కింద రెగ్యులర్(శాశ్వత) ఉద్యోగులను అసిస్టెంట్స్‌గా పనిచే యమని ఆర్టర్ ఇవ్వడమేంటని నిరసన తెలిపారు.

ఫంక్షన్‌కు వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ

కాచిగూడ, డిసెంబర్ 4: గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభర ణాలు, నగదు దొంగిలించిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. డీఐ సీహెచ్.సురేశ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ కుద్బిగూడ ప్రాంతానికి చెందిన కృష్ణయాదవ్ కుమారుడు ఉమాకాంత్‌యాదవ్ మంగళవారం కుటుంబసభ్యులు ఫంక్ష న్‌కు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు తీయగా.. ఇల్లంతా చిందరవందరగా ఉండి ఇంట్లోని బీరువా తాళాలు పగులగొట్టి, అందులో ఉన్న రూ.3లక్షలు, తులం బంగారం ఆభరణాలను దుండగులు దొంగిలించారు. వెంటనే ఉమాకాంత్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కాచిగూడ డీఎస్సై సురేశ్‌కుమార్, క్లూస్‌టీం, ఫింగర్‌ప్రింట్స్ సిబ్బంది వివరాలను సేకరించారు. నిందితుడి ముఖం సీసీ ఫుటేజీల్లో స్పష్టంగా కనిపించడంలేదని, ఆ సమయంలో ఆ విధిలోకి ఎవరెవరు వచ్చారనేదానిపై ప్రజలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవాబుపేట, డిసెంబర్ 4 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు. బుధవారం నవాబు పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మత్తు పదార్థాలపై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలన్నారు. తొందరగా డబ్బులు సం పాదించాలనే ఆశతో చాలా మంది మోసపోతున్నారని వివరించారు. అపరిచితుల నుంచి కాల్స్, ఓటీపీలు వచ్చినా స్పందించకూడదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేశ్వర స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో కొత్త బోరు

మర్పల్లి, డిసెంబర్ 4: నీటి సమస్య నివా రణకు శ్మశాన వాటికలో నూతన బోరు వేయించినట్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కాంత్, నాయకులు రాములు యాదవ్ తెలి పారు. బుధవారం నిర్వహించిన ఈ కార్య క్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఫసి యుద్దీన్, నాయకులు గణేశ్, రామేశ్వర్, దివాకర్, రాచన్న, రంగారెడ్డి, మహిపా ల్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు అందజేత

రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లను అందజేస్తున్న ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, ఏవో జ్యోతి

వికారాబాద్, డిసెంబర్ 4 : పురుగుమందులు వాడే సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ మండల పరి లోని గొట్టిముక్కల గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు సమగ్ర సస్య రక్షణ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పురుగు గుడ్లపై వేప నూనె పిచికారీ, రెక్కల పురుగుపై నిఘా పెట్టటానికి లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రైకోగ్రామా గుడ్డు పరాన్న జీవి ఉపయోగం గురించి వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ యమున మాట్లాడుతూ వరి లో తీసుకోవాల్సిన సమగ్ర సస్య రక్షణ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు సుధ, ఉదయ్‌శంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యప్ప , ఆదర్శ రైతులు లాలప్ప, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జనవరి నుంచి హైడ్రా గ్రీవెన్స్

ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ ■ హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలంగాణ): రోజుకొక సంచలనాత్మక నిర్ణయంతో హైడ్రా హడావిడి చేస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లోపల హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, నాలాలు, పార్కుల ఆక్రమణలపై దృష్టిపెట్టిన హైడ్రా ఇకపై ప్రజల నుంచి నేరుగా ఆక్ర మణలపై ఫిర్యాదులు స్వీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ అధికారులతో చర్చించారు. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లలో గ్రీవెన్స్ మాదిరి హైడ్రా కార్యా లయంలో సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకుంటే బాగుంటుందని అధికారులు సూచించడంతో ప్రభుత్వానికి ఇందుకు సంబంధించిన నివేదిక పంపించారు. సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో కొత్త సంవత్సరం జనవరి నుంచి ప్రతీ సోమవారం హైడ్రా కార్యాల యంలో గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో గత 40 ఏళ్లలో 45 శాతం చెరువులు కబ్జాకు గురయ్యాయని, ఉన్న చెరువులను కాపాడుకోవడంతో పాటు హైదరాబాద్‌ను వరద ముప్పు నుంచి తప్పించాలంటే నాలాల ఆక్రమణలపై కూడా దృష్టిపెట్టాలని కమిషనర్ రంగ నాథ్ చెబుతున్నారు. ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి బృందాల వారీగా పని చేస్తున్నప్పటికీ పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందన్న భావన కలుగుతుందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రభుత్వా నికి హైడ్రా ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు నివేదిక కూడా ఇచ్చినట్లు తెలిసింది. హైడ్రా కార్యా లయంలోనే పీఎస్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రాపై చర్చించనున్న నేపథ్యంలో తమ కూల్చివేతలు, చెరువుల సుందరీకరణకు సంబంధిం చిన రిపోర్ట్ తయారు చేస్తున్నట్లు తెలిసింది.

ద్విచక్ర వాహనాలు, కార్ల చోరీ.. పాత నేరస్తుడి అరెస్టు

ఎల్బీనగర్, డిసెంబర్ 4: ద్విచక్ర వాహనాలు, కార్లను చోరీ చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ఓ పాత నేరస్తుడిని చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. చైతన్యపురి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గురు స్వామి కథనం ప్రకారం.. హైదరాబాద్ గోల్కొండకోట ప్రాంతానికి చెందిన సయ్యద్ సాహి ల్(23)ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. గతంలో సాహిల్ హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని పది పోలీస్‌స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా చోరీలు మానకపోవడంతో సాహిల్‌ను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి అతడిని నుంచి యమహా, స్ప్లెండర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, ఒక టాటా నెక్సన్ కారును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు

దరఖాస్తుల ఆహ్వానం

దౌల్తాబాద్, డిసెంబర్ 4: దౌల్తాబాద్ మం డలంలోని బాలంపేట గ్రామంలోని కస్తూ ర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇం టర్ అతిథి అధ్యాపకులకు , ఉపాధ్యాయు లుగా పని చేయడానికి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారిని జ్యోతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపా రు. పాఠశాలలో ఖాళీగా ఉన్న పీజీ సీఆర్‌టీ తెలుగు వృక్షశాస్త్రం, సీఆర్‌టీ జీవశాస్త్రం బోధించవలసి ఉంటుందన్నారు.పైన తెలి పిన సబ్జెక్ట్‌లు ఇంటర్ మరియు పాఠశాలలో పని చేయుటకుగాను ఆసక్తి గల అభ్యర్థులు శుక్రవారం సాయంత్రం వరకు దరఖా స్తు లు ఇవ్వాలని కోరారు.ఆకాడమిక్ 80 శాతం, ప్రొఫెషనల్ 20 శాతం టెట్ ,పీజీ క్వాలిఫై అయి ఉండాలన్నారు.ఇందుకు సంబంధించిన పత్రాలు తీసుకుని గురు కుల పాఠశాలను సంప్రదించాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ

దోమ, డిసెంబర్ 4:దోమ మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ కన్వీనర్ రవికు మార్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. నూతన కమిటీ అధ్యక్షుగా కే వసు రామ్, ఉపాధ్యక్షులుగా మల్లేశం, సునిత, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, కోశాధి కారి, సోషల్ మీడియా కన్వీనర్‌లుగా లక్ష్మ ణ్,బాలవర్దన్,కార్యదర్శులుగా శంకరయ్య, బీమ్లా, భీమయ్యలను ఎన్నుకున్నారు.

బిర్యానీలో బొద్దింక..

కొత్తపేట 'కృతుంగ' రెస్టారెంట్‌లో ఘటన

ఆర్కేపురం, డిసెంబర్ 4: ఎల్బీనగర్ కొత్తపేట్‌లోని 'కృతుంగ' రెస్టారెంట్‌లో బుధవారం వనస్థలిపురానికి చెందిన సందీప్ అతడి స్నేహితులతో కలిసి బిర్యానీ తినేందుకు వచ్చారు. అయితే వారు తినేందుకు చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయగా.. అందులో బొద్దింకలు ప్రత్యక్షమయ్యాయి. బాధితుడు సందీప్ రెస్టారెంట్ మేనేజర్ జానకిరా మ్‌ని ఇది ఏమిటని ప్రశ్నించగా.. ఆయన నిర్లక్ష్యంగా, దురుసుగా సమా ధానం ఇచ్చారు. దీంతో సందీప్ జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారి 20 నిమిషాల్లో వస్తానని చెప్పి ఎంతకీ రాకపోవడంతో తిరిగి కస్ట మర్ మళ్లీ అతడికి ఫోన్ చేశాడు. సద రు అధికారి ఫోన్ స్విచాఫ్ చేశాడు. దీంతో కస్టమర్ చేసేదిలేక ఆందో ళన చేపట్టాడు. అనునిత్యం ఏదో ఒక హోటల్‌లో ఇలాంటి ఘట నలు చోటుచేసుకుంటున్నా అధి కారుల్లో మాత్రం ఎటువంటి చలనం ఉండటంలేదని, తుతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

పార్కులను అభివృద్ధి చేస్తాం

సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికారులు

చంపాపేట, డిసెంబర్ 4: నియోజకవర్గ పరిధిలోని పార్కులను ఆహ్లా దకరంగా అభివృద్ధి చేస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా బుధవారం లింగోజిగూడ డివిజన్ పరి ధిలోని సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కులో కొనసా గుతున్న అభివృద్ధి పనులను బుధవారం స్థానికులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ని యోజకవర్గ పరిధిలో ఉండే అన్నీ పార్కుల్లో సుగంధపు వాసనలిచ్చే పూల మొక్కలు, ప ర్యాటకు లకు చలువనిచ్చే పచ్చని చెట్లునాటి, పార్కుల గత స్వరూపాన్ని మారు స్తానన్నారు. అంతే కాకుండా పార్కుల సందర్శనకు వచ్చే పర్యాటకు లకు ఆహ్లాదకరమైన వాతావారణాన్ని కల్పించే విధంగా పార్కులు అభి వృద్ధి చేస్తానని తెలిపారు. ఇందులో భాగంగా సరూర్‌నగర్ ప్రియద ర్శిని పార్క్ ప్రవేశ ద్వారం వద్ద నెమలి ఆకారంలో ఒక అందమైన దృశ్యాన్ని వేయించడంతోపాటు, పార్కులో ఓపెన్ జిమ్, వాలీబాల్ కోర్ట్, యోగా సెంట ర్, టాయిలెట్స్, నూతనంగా మరో బోర్‌వెల్ ఇంకా కొన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వరప్రసా ద్‌రెడ్డి, నాయకులు రాకేశ్ ఠాగూర్, తోట శేఖర్, భాస్కర్, గంగపుత్ర, తిలక్‌రావు, జగన్నాథ్‌రెడ్డి, మధుసాగర్, శ్రీకాంత్, అశీష్, టింకు, నరేశ్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ పై నుంచి పడిన టిప్పర్

■ డ్రైవర్ సజీవ దహనం

■ గౌడవెల్లి పరిధిలో ఘటన

అగ్నికి ఆహుతి అయిన టిప్పర్

మేడ్చల్, డిసెంబర్ 4: చెత్త లోడుతో బాహ్య వ లయ రహదారి మీదుగా వెళ్తున్న టిప్పర్ ప్రమాద వశాత్తు కిందపడి మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనం అయిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టే షన్‌లో పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాచలం జిల్లా ఇల్లెందుకు చెందిన పినబోయిన సందీప్(25) కీసర పోలీస్‌స్టేషన్ పరి ధిలోని రాంపల్లిలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం అర్ధ రాత్రి తర్వాత అతడు మియాపూర్ నుంచి చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించేందుకు చెత్తను లోడ్ చేసిన టిప్పర్‌ను బాహ్య వలయ రహ దారి మీదుగా తీసుకు వస్తున్నాడు. మార్గమ ధ్యంలో మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామ పరిధి లోని రాగానే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ బాహ్య వలయ రహదారి పైనుంచి కింద పడింది. ఆ వెంటనే టిప్పర్‌కు మంటలు అంటు కుని, పూర్తిగా దగ్ధమైంది. 100వాహనానికి వచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, అగ్ని మాపక శకటం సాయంతో టిప్పర్‌కు అంటు కున్న మంటలను ఆర్పివేశారు. ఈ మంటల్లో డ్రైవర్ సందీప్ సజీవ దహనం అయ్యాడు. డ్రైవర్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం.. వ్యక్తి రిమాండ్

కాచిగూడ, డిసెంబర్ 4:విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మభ్యపెట్టి డబ్బులు దండుకున్న వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. అల్వాల్ ప్రాంతానికి చెందిన అశోక్ కుమారుడు వెల్లంకి సాయికిరణ్(34)గత కొన్నేళ్లుగా నగరంలోని పలు ప్రాంతాల్లో వెల్లంకి కన్సల్టెన్సీ పేరుతో కంపెనీ నడిపిస్తున్నాడు. ఉద్యోగ రీత్యా విదేశాలకు పంపిస్తానని అనేక మంది నుంచి రూ.30లక్షలు వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించడం లేదు. నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదని బాధితులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో కాచిగూడకు చెందిన బాధితుడు విష్ణు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బుధవారం సాయికిరణ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్సై సురేశ్ కుమార్ తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

వికారాబాద్, డిసెంబర్ : బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు జీ.జే విజయరాజు తెలిపారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఆయన నివాసంలో ది మోటో ఆఫ్ రెడ్ హౌస్ ఫౌండేషన్, బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. అనంతరం బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అంద జేశారు. కార్యక్రమంలో బ్రెడ్ కో ఆర్డినేటర్ సత్తయ్య, పాస్టర్ హేమలత, మహిళలు ఉన్నారు.

దాడులను నిరసిస్తూ ర్యాలీ

తాండూరు, డిసెంబర్ 4: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతన్న దాడులను యావత్ సమా జం ముక్తకంఠంతో ఖండించాలని, వారికి అండగా నిలవాలని హిందూ ధర్మ పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, స్వామీజీల అక్రమ అరెస్టులను నిర సిస్తూ బుధవారం తాండూరు పట్టణంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ ఇస్కాన్ సంస్థ బంగ్లా దేశ్‌లో నిరుపేదల కడుపునింపుతుందన్నారు. దీనిని ద్రోహంగా పరిగణించిన ఆ ప్రభుత్వం స్వామీజీలను అరెస్టు చేసి చిత్ర హింసలకు గురిచేయడం చాల బాధకరమన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నేతలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు, హిందువులు పాల్గొన్నారు

కొనసాగుతున్న దీక్షలు

వికారాబాద్, డిసెంబర్ 4 : నిరుపేదల అభివృద్ధి కోసం ధర్మ సమాజ్ పార్టీ రెండో రోజు దీక్షలు చేపట్టినట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద లకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు తదితర సంక్షేమ పథకాలు అందించాలనాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 3 కోట్ల మంది ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఈబీసీ పేద ప్రజలకు, అగ్రకుల పేదలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా బలహీన వర్గాల ప్రజలకు సమాధి కడుతుందని మండిపడ్డారు. ప్రజలు ఈ దోపిడీ ప్రభుత్వాలకు సమాధి కట్టే యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో జిల్లా కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయం

■ నలుగురిపై కేసు.. ఇద్దరి అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 4(నమస్తే తెలం గాణ):గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తు లను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 1.50కిలోల గంజాయితో పాటు రూ.17వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ముస్తఫా హుస్సేన్, ఇస్లీ కవితు ధూల్‌పేటకు చెందిన గాయత్రి, వరలక్ష్మి వద్ద నుంచి కిలో రూ.11వేలకు గంజాయి కొనుగోలు చేసి, చిన్నచిన్న ప్యాకెట్లలో ప్యాక్‌చేసి ఫతేనగర్, ఒడ్డెర బస్తీలో ఇల్లు అద్దెకు తీసుకుని విక్రయి స్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌టీ ఎఫ్ పోలీసులు నిందితుల నివాసాలపై దాడులు చేసి ముస్తఫా హుస్సేన్, కవితలను అరెస్టు చేశారు. వారి నుంచి 1.50కిలోల గంజాయి, రూ.17వేల నగదు, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గంజాయి సరఫరా చేస్తున్న ధూల్‌పే టకు చెందిన గాయత్రి, వరలక్ష్మిలపై కూడా కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలి పారు. ఇదిలా ఉండగా.. గంజాయి విక్ర యిస్తూ పట్టుబడిన కవితపై గతంలో కేసులు ఉన్నాయని, తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసిన సందర్భాలున్నట్లు